## తమాషా ప్రశ్నలు – వెరైటీ సమాధానాలు

1. పగలు కూడా కనపడే నైట్ ఏమిటి?

జ. గ్రానైట్

2. ఎగ్జామినర్ దిద్దని పేపర్ ఏమిటి?

జ. న్యూస్ పేపర్.

3. వేలికి పెట్టుకోలేని రింగ్ ఏమిటి?

జ. ఫైరింగ్

4. అందరూ భయపడే బడి ఏమిటి?

జ. చేతబడి.

5. అందరూ నమస్కరించే కాలు ఏమిటి?

జ. పుస్తకాలు

6. వీసా అడగని దేశమేమిటి?

జ. సందేశం.

7. ఆయుధంలేని పోరాటమేమిటి?

జ. మౌనపోరాటం.

8. గుడ్డు పెట్టలేని కోడి ఏమిటి?

జ. పకోడి

9. కనిపించని వనం ఏమిటి?

జ. పవనం.

10. నీరు లేని వెల్ ఏమిటి?

జ. ట్రావెల్

11. నారి లేని విల్లు ఏమిటి?

జ. హరివిల్లు

12. డబ్బులుండని బ్యాంక్ ఏమిటి?

జ. బ్లడ్ బ్యాంక్

13. వేసుకోలేని గొడుగు ఏమిటి?

జ. పుట్టగొడుగు.

14. చీమలు కనిపెట్టలేని షుగర్ ఏమిటి?

జ. బ్రౌన్ షుగర్

15. వేయలేని టెంట్ ఏమిటి?

జ. మిలిటెంట్

16. మొక్కకు పూయని రోజాలు ఏమిటి?

జ. శిరోజాలు.

17. రుచి లేని కారం ఏమిటి?

జ. ఆకారం

18. చారలు లేని జీబ్రా ఏమిటి?

జ. ఆల్జీబ్రా

19. అందరూ కోరుకునే సతి ఏమిటి?

జ. వసతి.

20. అందరికి నచ్చే బడి ఏమిటి?

జ. రాబడి.

21. తాజ్ మహల్ ఎక్కడుంది?

జ. భూమ్మీద.

22. ఇంటికి పెట్టలేని గేట్ ఏమిటి?

జ. ఇంటరాగేట్

23. అంకెల్లో లేని పది?

జ. ద్రౌపది.

24. చేపల్ని తినే రాయి ఏమిటి?

జ. కొక్కిరాయి.

25. వాహనాలకు ఉండని టైర్లు ఏమిటి?

జ. సెటైర్లు

26. భార్య లేని పతి ఎవరు?

జ. అల్లోపతి

27. అన్నం తినకపోతే ఏమవుతుంది?

జ. మిగిలిపోతుంది.

28. కూర్చోలేని హాలు ఏమిటి?

జ. వరహాలు.

29. వాహనాలకు ఉండని టైర్ ఏమిటి?

జ. రిటైర్

30. తినలేని కాయ ఏమిటి?

జ. లెంపకాయ

31. అందరికీ ఇష్టమైన కారం ఏమిటి?

జ. ఉపకారం.

32. కరవలేని పాము?

జ. వెన్నుపాము.

33. కొట్టకుండా తగిగే దెబ్బ ఏమిటి?

జ. వడదెబ్బ

34. తాగలేని పాలు ఏమిటి?

జ. పాపాలు.

35. పూజకు పనికిరాని పత్రి ఏమిటి?

జ. ఆసుపత్రి

36.గీయలేని కోణం ఏమిటి?

జ. కుంభకోణం.

37. చెట్లు లేని వనం?

జ. భవనం.

38.వెలిగించలేని క్యాండిల్?

జ. ఫిల్టర్ క్యాండిల్.

39. కోడి వేడినీళ్లు తాగితే ఏం చేస్తుంది?

జ. ఉడకబెట్టిన గుడ్డు పెడుతుంది.

40. స్కూల్ బ్యాగులో ఉండని స్కేలు

జ. రిక్టర్ స్కేలు

41. తాగలేని రసం ఏమిటి?

జ. పాదరసం.

42. పిల్లలు ఉండని స్కూల్ ఏమిటి?

జ. డ్రైవింగ్ స్కూల్

43. నడవలేని కాలు ఏమిటి?

జ. పంపకాలు

44. ఆడలేని బ్యాట్ ఏమిటి?

జ. దోమల బ్యాట్

45.. కనిపించని గ్రహం ఏమిటి?

జ. నిగ్రహం.

46.. భోజనంలో పనికి రాని రసం ఏమిటి?

జ. పాదరసం.

47. తాగలేని రమ్ ఏమిటి?

జ. తగరం.

48. దేవుడు లేని మతం ఏమిటి?

జ. కమతం

49.  దున్నలేని హలం?

జ. కుతూహలం.

50. రాజులు నివశించని కోట ఏమిటి?

జ. తులసి కోట

51. వైద్యులు ఆపరేషన్ చేస్తున్నప్పుడు ముఖానికి గుడ్డ ఎందుకు కట్టుకుంటారు?

జ. ఎవరు చేశారో తెలియకూడదని

52. నోరు లేకపోయినా కరిచేవి?

జ. చెప్పులు

53. చేయడానికి ఇష్టపడానికి ధర్మం

జ. కాలధర్మం

54. డబ్బులు ఉండని బ్యాంకు

జ. బ్లడ్ బ్యాంక్

55. ఒకే చోదకుడితో నడిచే బస్సు

జ. డబుల్ డెక్కర్ బస్సు

56. ఎంత విసిరినా చేతిలో ఉండే కర్ర

జ. విసనకర్ర

57. ఉత్తరానికి, దక్షిణానికి తేడా?

జ. ఉత్తరం పోస్టు డబ్బాలో వేయగలం. దక్షిణాన్ని వేయలేం.

58. విసిసిపీ నదిలో ఎక్కువ ఏమున్నాయి?

జ. 'సీ'లు

59. మొదటి ర్యాంకు రావాలంటే పరీక్షలు ఎలా రాయాలి?

జ. పెన్నుతో

60. మనకు కలలు ఎందుకు వస్తాయి.

జ. కంటాం కాబట్టి